# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం 27 ఏప్రిల్ 2025

DIGITAL EDITION



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440


# దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

- పదేండ్లలో తెలంగాణ ప్రజల కల నెరవేరలేదు
- ప్రజల ఇష్టం ప్రకారం మా ప్రభుత్వం నడుస్తోంది
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
- ఇది ఇండియాలో అతిపెద్ద రుణమాఫీ
- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం
- పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నాం
- సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నాం
- పదేండ్లల్లో నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది
- మేము వచ్చాక ఏడాదిలోనే 57 వేల ఉద్యోగాలిచ్చాం
- ఇటీవల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు సాధించాం
- సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను బలోపేతం చేస్తున్నాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం
- మొదటి ఏడాదిలో రూ.22 వేల కోట్ల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
- ఫ్రీ బస్సు స్కీంకు రూ.500 వేల కోట్లు ఖర్చు చేశాం
- రాజీవ్ ఆరోగ్య శ్రీ మా పథకాల్లో మరో అద్భుతమైన పథకం
- పేదలకు కార్పొరేట్ వైద్యం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నాం
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సమస్య వింటున్నాం
- దీని కోసం ప్రజావాణిని నిర్వహిస్తున్నాం
- మేము ఇటీవలే ఎస్సీ వర్గీకరణ చేశాం
- థర్డ్ జెండర్?ను పోలీస్ శాఖలో రిక్రూట్ చేసుకున్నాం
- తలసరి ఆదాయంలో మేము టాప్?లో ఉన్నాం

# వరంగల్ సభతో సరికొత్త చరిత్ర

ప్రజా గొంతుక డెస్క్ వరంగల్‌లో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలతో కదలిరావాలని సూచించారు. సభకు వచ్చేవారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. సభకు వచ్చేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని, వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి తరలిరావాలని సూచించారు.ఎల్కతుర్తి వేదికగా చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభను నిర్వహిస్తాం' అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏండ్లు అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.







# పాక్‌తో క్రికెట్ అస్సలే వద్దు..

ప్రజా గొంతుక డెస్క్ జమ్ముకాశ్మీర్‌లోని పహెల్గాం జిల్లాలో 26 మంది టూరిస్టులను పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్చి చంపిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఘాటుగా స్పందించారు.ముందుగా ఈ ఘటనను ఖండించిన ఆయన.. పాకిస్తాన్‌తో ఇకపై మ్యాచులు ఆడేది లేదని స్పష్టంచేశారు.పాకిస్తాన్‌తో భారత్ క్రికెట్ సంబంధాలను పూర్తిగా తెంచుకోవాలని బీసీసీఐకి సూచించారు. ఉగ్రదాడులు ఏటా జరుగుతున్నాయి. ఇది జోక్ కాదు. టెర్రరిజాన్ని సహించేది లేదని తెలిపారు. కాగా, 2013లో చివరిసారిగగా పాక్ తో ద్వైపాక్షిక సిరీస్ ఆడిన భారత్.. ఐసీసీ టోర్నీల్లో మాత్రం హైబ్రిడ్ మోడల్లో తటస్థ వేదికలలో మ్యాచులు ఆడుతోంది. కాగా, ఇప్పటికే బీసీసీఐ సైతం పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్ లను పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది.

# లిక్కర్ అమ్మిన కవిత.. రాహుల్ ను విమర్శించడమా



ప్రజా గొంతుక డెస్క్రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. లిక్కర్ వ్యాపారం చేసిన కవిత.. రాహుల్ పై మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. లిక్కర్ వ్యాపారం చేసిన ఆమె.. దేశం కోసం శ్రమిస్తున్న రాహుల్ గాంధీని విమర్శిస్తే ప్రజలు హర్షించరు' అని వ్యాఖ్యానించారు.

# అందాల పోటీలకు విద్యార్థులను ఆహ్వానిస్తం..



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న ప్రపంచ అందాల పోటీల ప్రారంభోత్సవానికి గురుకుల విద్యార్థులకు ఆహ్వానం అందిస్తామని బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అందాల పోటీల్లో 150 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు

# అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో విద్య

శివంపేట అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే పరిశీలించిన సూపర్వైజర్ సంతోష.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, 26:



మెదక్ జిల్లా. శివాంపేట మండల కేంద్రమైన అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని శివంపేట అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష మేడం మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో మాత్రం సంవత్సరంలో చేసిన అభివృద్ధి గురించి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం పిల్లల యొక్క అభివృద్ధి పరిశీలన పత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కూడా ఈసీసీఈ డే జరుగుతున్నాయి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్... లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉద్యమస్ఫూర్తినిరగిలించినగులాబీ జెండా

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర మండలం వంగవీడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి- వీరారెడ్డి ఆధ్వర్యంలో చలో వరంగల్ టీఆర్ఎస్ పార్టీ వేడుకలకు మధిర మండలం వంగవీడు గ్రామం ముస్తాబౌతుంది..ఈ వేడుకల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా పార్టీ జెండా దిమ్మెకు బిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగును వేస్తూ తాజా మాజీ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ నాయకులను కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఉద్యమస్ఫూర్తిని రగిలించిన జెండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జెండా అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా తెలంగాణ అభివృద్ధిని గత పదేళ్ల కాలంలో ఉరుకులు పెట్టించినది ఈ జెండా అని ప్రజాసంక్షేమాన్ని విస్మరించే ప్రభుత్వాలను నిగ్గదీస్తూ తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని అందించే విధంగా పాలకుల మెడలు వంచేది ఈ జెండానేనని తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా రక్ష ఈ జెండాఅని ఇంతటి ఘనచరిత్ర కలిగిన ఈ జెండా మన జెండాను గులాబీ జెండా రజతోత్సవ వేడుక పండుగకు మన వంగవీడు గ్రామం నుంచి భారీగా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లి ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్స్ మోదుగు సంపత్ తోటపల్లి ఏసోబు మరియు గ్రామ శాఖ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తెరాస కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా మంజూరు

ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నవీన్ గుప్త.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 26:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుపుతున్న మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరి చేస్తామని ప్రకటించడం జరిగింది. దాంట్లో భాగంగానే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మన శివంపేట మండలానికి 382 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించడం జరిగింది. అలాగే పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన శభాష్ పల్లికి 40 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగింది. మొత్తం శివంపేట మండలానికి 422 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారుల ఎంపిక గ్రామాలలో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుంది. అసలైన అర్హులను గుర్తించి పార్టీలకతీతంగా ఎంపిక చేయడం జరుగుతుంది.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రకటించి ఒక గృహాన్ని కూడా మంజూరు చేయని ప్రభుత్వం అప్పటి కెసిఆర్ ప్రభుత్వం. అప్పుడు బిఆర్ఎస్ నాయకులు కడుపునింపుకోవడానికి వారి ఆస్తులు పెంచుకోవడానికి పనిచేసింది తప్ప ప్రజల కోసం ఏ ఒక్కరోజు కూడా పనిచేసిన దాఖలాలు లేవు.కానీ ప్రస్తుత మన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు .శివంపేట మండలానికి 422 ఇందిరమ్మ గృహాలను మంజూరి చేయించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజి రెడ్డి కి , ఇన్చార్జి మినిస్టర్ కొండా సురేఖ కి , ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి, మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.

# టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు.

కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 26 :






మెదక్ జిల్లాలోని శివంపేట మండలంలోనీ కొత్తపేట గ్రామంలో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఫార్మసీ విభాగాలకు చెందినవిద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు గ్రాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కాలేజీ ప్రొఫెసర్ కమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్ర మన్యన్ టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన నీలం సంధ్య, అత్తెల్లి వంశీ సిద్ధార్థ రెడ్డి, విస్లావత్ చంటి నాయక్, తొగిట కళ్యాణ్ రామ్ గౌడ్ లను విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన జీవితానికి ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.డాక్టర్. కల్లూరి సతీష్ కుమార్ విభాగాధిపతి మాట్లాడుతూ ఉచిత స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నతా శిఖరాలను అధిరోహించి జీవితంలో స్థిరపడాలని కోరుకున్నారు.డాక్టర్ షేక్ రెహానా పర్వీన్ రాజ్కుమార్ పరీక్ష విభాగం విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.






టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మరియు ఇంచార్జ్ అదనప కలెక్టర్ చందర్ నాయక్ గారు ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఏర్పాటు చేసిన అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది..

అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మాట్లాడుతూ

కామారెడ్డి కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఇట్టి సందర్భంగా పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మరియు అంబలి కేంద్రం వారి యొక్క దాహం తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అదేవిధంగా టిఎన్జీవోస్ ఆద్వర్యంలో చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు.

అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ జిల్లా శాఖ యొక్క ఆనవాయితీగా వస్తుందని..ఇట్టి చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది...

ఇట్టి కార్యక్రమంలో..
జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..
కార్యదర్శి ఎం నాగరాజు..
సహాధ్యక్షులు ఎం చక్రధర్..
కోశాధికారి ఎం దేవరాజు..
ఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్ మరియు ఎంసీ పోచయ్య..
జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి మరియు రాజారెడ్డి..
ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్..
కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్..
ఈసీ మెంబర్ శ్రీకాంత్, సాయినాథ్ మరియు అశ్వాక్..
కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి మరియు సృజన్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు..
ఉపాధ్యక్షులు ఎం కిషన్..
%టూమీటూ% రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్..
మరియు సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు...




# చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన...

బి ఆర్ ఎస్ విరాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు, జిల్లా వాక్ఫ బోర్డు సభ్యులు జమాలుద్దీన్ గారితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ. మాన ఇంటి పార్టీ పండగకు పెద్ద ఎత్తున తరలివ స్తామని మైనార్టీ నాయకులందరూ కూడా మద్దతు తెలిపారు అని అన్నారు.కెసిఆర్ పరిపాలన కాలంలో తెలంగాణ సంతోషంగా ఉండేది.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే తెలంగాణ రాష్ట్రంసంక్షోభమునుఅనుభవిస్తున్నది.రేపు వరంగల్ లో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాజతో త్సవం రాష్ట్రంలోనే కనువిప్పు కలిగే విధంగా కెసిఆర్ నాయ కత్వంలో జరగబోతుంది. వారి మాటలు వినాలని రాష్ట్రములో అందరూ కూడా వేయికళ్లతో చూస్తు న్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని నిండా ముంచిన కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని అన్నారు.మళ్లీ వచ్చేది కేసీఆర్ గారే. వారి నాయకత్వంమే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు.ఈ కార్యక్రమం లో వి రాజు, వాజీద్, భీమన్న, బీరప్ప, శ్రీనివాసులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ విజ్ఞాన్ లో వేసవి ఉచిత శిక్షణా శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో ఉచిత శిక్షణా శిబిరం పేరుతో అనేక విభాగాలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ వేసవి సెలవులలో సైతం రాహుల్ విద్యాలయం ప్రిన్సిపల్ వర్మ రాజు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా శిబిరంను ఈరోజు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రాంగణంలో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేశవ రావు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు వేసవి సెలవులలో సైతం ఉచితంగా కంప్యూటర్స్, క్రికెట్,కుట్టు శిక్షణ వంటి పలు విభాగాలలో ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం యాజమాన్యం వారిని అభినందించారు.ప్రతీ సంవత్సరం ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న రాహుల్ విజ్ఞాన్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్ కుమార్,ప్రతిభ కు అభినందనలు తెపారు.చర్ల మండలం విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం కంప్యూటర్,క్రికెట్, కుట్టు శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు పోలిన రాముడు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, నీలి నందు,ఎస్ కే షాజహాన్, సి.వి రమణ ,మాతా రమణయ్య , జవ్వాది రవికుమార్, హరిచరణ్,భారతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎం.వి.ఎల్ నరసింహారావు ,బి.క్రాంతి కుమార్, ఎస్.కె ఉస్మాన్,కె.ప్రదీప్, ఎ.బోస్ బాబు,రాజా,లావణ్య.ఉపాధ్యాయుని.ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చింతల్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం

-కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ. ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ లో గల శ్రీనివాస్ నగర్ కాలనిలో రూ 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచే పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కమ్యూనిటీ హాల్ గోడ ఎత్తు తక్కువ ఉండటం వలన అల్లరిమూకలు గుర్తు తెలియని వ్యక్తులు వల్ల చుట్టుపక్కల ఇల్లు వాళ్ళు ఇబ్బందికి గురువుతున్నారని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రాగ వెంటనే ఈ ప్రతిపాదనలు పంపించి ప్రహరీ గోడ పనులు మంజూరు చేపించి పనులు చేపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్,నాక్ ఏఈ నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘము అధ్యక్షులు నర్సింగ్ రావు,గోపాల్,శంకర్,స్వప్న, రమణయ్య,పండరి బాబు,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# బంగారంలో పెట్టుబడి ఎంతో సురక్షితమైనది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బంగారంలో పెట్టుబడి ఎప్పటినుంచో సురక్షితమైనదిగా భావిస్తారు. భారతదేశంలో బంగారం కేవలం ఆర్థిక పెట్టుబడి మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక విలువలతో ముడిపడి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూశాయి, ఇప్పుడు అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లలో బంగారం ధరలు రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. మరి ఇంతకీ రానున్న పదేళ్లలో బంగారం ధరలు ఎలా ఉండవచ్చు? ఇప్పుడ బంగారం కొంటున్న.. కొనిపెట్టుకున్న వారి పరిస్థితి ఏంటి? నిపుణులు ఏమని అంచనా వేస్తున్నారు? బంగారం ధరల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలు, నిపుణుల అభిప్రాయాలను వివరంగా తెలుసుకుందాం.రానున్న దశాబ్దం కాలంలో బంగారం ధరలు ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్ల వంటి అంశాల ఆధారంగా పెరిగే అవకాశం ఉంది. నిపుణులు దీర్ఘకాలంలో బంగారం ధరలు 10 గ్రాములకు రూ. 1 లక్షకు చేరవచ్చని అంచనా వేస్తున్నప్పటికీ, సరఫరా పెరిగితే ధరలు తగ్గే అవకాశం కూడా ఉంది. భారతీయ పెట్టుబడిదారులు బంగారంలో పెట్టుబడి పెట్టే ముందు మార్కెట్ ట్రెండ్‌లను గమనించి, ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అందుకే ఇక్కడ కొంతమంది నిపుణుల సలహాలు, సూచనలు తెలుసుకోండి.బంగారం ధరలు అనేక ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై ఆధారపడి ఉంటాయి. నిపుణుల అంచనాల ప్రకారం, తదుపరి దశాబ్దంలో ఈ క్రింది అంశాలు బంగారం ధరలను నిర్ణయిస్తాయి.ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం: ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో మార్పులు బంగారం డిమాండ్‌ను పెంచుతాయి. జేపీ మోర్గాన్ నిపుణులు 2026 నాటికి బంగారం ధర ఔన్సుకు %వి%4,000 దాటవచ్చని అంచనా వేస్తున్నారు, దీనికి మాంద్యం భయాలు, వాణిజ్య ఉద్రిక్తతలు కారణమని పేర్కొన్నారు.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు: యూఎస్-చైనా వాణిజ్య వివాదాలు, ఇతర అంతర్జాతీయ సంఘర్షణలు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. ఈ ఉద్రిక్తతలు కొనసాగితే, బంగారం ధరలు గణనీయంగా పెరగవచ్చు.సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు: సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా చైనా, గత మూడు సంవత్సరాలుగా ఏటా 1,000 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, బంగారం ధరలు దీర్ఘకాలంలో పెరుగుతాయి.డాలర్ విలువలో తగ్గుదల: డాలర్ విలువ తగ్గడం బంగారం ధరలను పెంచుతుంది, ఎందుకంటే బంగారం ధరలు సాధారణంగా డాలర్‌తో వ్యతిరేక సంబంధం కలిగి ఉంటాయి.సరఫరా, డిమాండ్ డైనమిక్స్: బంగారం సరఫరా పరిమితంగా ఉండటం, భారతదేశం, చైనా వంటి దేశాల్లో డిమాండ్ పెరగడం ధరలను పైకి నెట్టవచ్చు. అయితే, కొంతమంది నిపుణులు సరఫరా పెరిగితే ధరలు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.భారతీయ గృహిణులు బంగారంపై చూపే నమ్మకాన్ని ప్రశంసించారు. బంగారం యొక్క పనితీరు కాలక్రమేణా మెరుగుపడుతోందని, భారతీయ గృహిణులు ప్రపంచంలోనే అత్యుత్తమ ఆర్థిక నిర్వాహకులని పేర్కొన్నారు.అమెరికా త్వరలో తీవ్ర ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. క్రెడిట్ కార్డ్ రుణాలు, జాతీయ రుణాలు, నిరుద్యోగం పెరగడం, పెన్షన్ నిధుల విలువ తగ్గడం వంటి సమస్యలను పేర్కొన్నారు. 2035 నాటికి బంగారం ధర ఔన్సుకు %వి%30,000 (భారతీయ కరెన్సీలో సుమారు రూ.25,61,917) దాటుతుందని అంచనా వేశారు. అలాగే, వెండి 2030 నాటికి ఔన్సుకు %వి%3,000, బిట్‌కాయిన్ %వి%1 మిలియన్‌కు చేరుకుంటుందని కియోసాకి సిఫార్సు చేశారు.గోల్డ్‌మన్ సాచ్స్ 2025 చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు %వి%3,300కి చేరుకుంటుందని, తీవ్ర రిస్క్ సందర్భాల్లో %వి%4,500 వరకు పెరగవచ్చని అంచనా వేసింది. భారతదేశంలో, ఎంసీఎక్స్ గోల్డ్ ధరలు ఈ సంవత్సరం చివరిలో లేదా వచ్చే సంవత్సరం ప్రారంభంలో 10 గ్రాములకు రూ. 1 లక్ష మార్కును తాకవచ్చని నిపుణులు భావిస్తున్నారు.కొంతమంది నిపుణులు తదుపరి 5-10 సంవత్సరాల్లో బంగారం ధరలు 10 గ్రాములకు రూ. 1 లక్షకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు, దీనికి ద్రవ్యోల్బణం, ఆర్థిక అనిశ్చితి, మరియు సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు కారణమని పేర్కొన్నారు. అయితే, కొంతమంది బంగారం సరఫరా పెరిగితే ధరలు 10 గ్రాములకు రూ. 56,000 వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.2025లో ఊహించిన రాబడి: ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ప్రకారం, 2025 చివరి నాటికి బంగారం 71% రాబడిని అందించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు, దీనికి యూఎస్-చైనా వాణిజ్య వివాదాలు ఆర్థిక మాంద్యం భయాలు కారణమని పేర్కొన్నారు.భారతదేశంలో బంగారం ధరలు గత కొన్ని సంవత్సరాలుగా గణనీయంగా పెరిగాయి. ఉదాహరణకు, 2025 ఏప్రిల్ 24 నాటికి, 22 కారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 90,150కి చేరుకుంది, ఇది రికార్డు స్థాయి నుంచి కొంత తగ్గినప్పటికీ గణనీయమైన ధరే. అక్షయ తృతీయ వంటి పండుగ సీజన్‌లలో డిమాండ్ పెరగడం వల్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, ఇటీవలి రెండు రోజులలో బంగారం ధరలు రూ. 2,480 తగ్గాయి, ఇది కొనుగోలుదారులకు కొంత ఊరటనిచ్చింది.

# ఏవో నరేందర్ కి వినతి పత్రం ఇచ్చిన...

బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక):



తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశలో మల్లంకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏవో నరేందర్ కి వినతి ఇచ్చిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్ర రెడ్డి.ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూమల్లంకుంట రిజర్వాయర్ ప్రాజెక్ట్ తూమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశకిందఅన్నిపరిపాలనాప్రక్రియలతోపాటు జాగ్రత్తగా పరిశీలన తర్వాత ఆమోదించబడింది. రూ. 783 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్ట్ (జి.ఓ. నెం.3084/%ళాతీశీయ-××/ూా%2/2023, తేది: 26.04.2023) సుమారు 50,000 ఎకరాల వ్యవసాయ భూమికి నీటిని అందించగలదు, వేలాది మంది రైతులకు లాభదాయకంగా ఉండి, ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేస్తుంది.ఇలాంటి నేపథ్యంలో, ఒక్క పార్లమెంట్ సభ్యుడు డా. మల్లు రవి ప్రాతినిధ్యంపై మీరు ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలనే సిఫారసును జారీ చేయడం (మీ లేఖ నెం. %+%/652/2023, తేది: 10.04.2025) ఆశ్చర్యకరంగా, నిరాశ కలిగించే విషయంగా ఉందని అన్నారు..అన్ని స్థాయిల్లో పరిగణనకు వచ్చిన ప్రాజెక్టును ప్రజా చర్చ లేకుండా, సంబంధిత అధికారుల ఆమోదం లేకుండానే రద్దు చేయడం. సుమారు 250 కుటుంబాలు ప్రభావితమవుతాయనేది వాస్తవమే అయినప్పటికీ, వేలాది మంది రైతులకు లాభం చేకూరే ప్రాజెక్టును కొద్దిమంది కోసం నిలిపివేయడం సామాజిక న్యాయం సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటుంది.ప్రాజెక్ట్ రద్దుతో వేలాది మంది వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి లభ్యత నష్టమవుతుంది, తద్వారా వ్యవసాయ సంక్షోభం కొనసాగుతుంది.ప్రజా మౌలిక సదుపాయాలు శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరంగా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయాలి. రాజకీయ ఒత్తిడులపై ఆధారపడి తగిన ప్రాజెక్టులు నిలిపివేయడం తగదని అన్నారు.నిర్దిష్టంగా బాధితుల పునరావాసానికి చర్యలు తీసుకోవాలి, కాని ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేయడం సమంజసం కాదు.మా వినతులుమల్లంకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును తక్షణమే వెనక్కి తీసుకోవాలి. ప్రాజెక్టును ప్రారంభించడాన్ని మరియు విజయవంతంగా పూర్తిచేయడాన్ని అడ్డుకునే ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. నిజంగా ప్రభావితమైన కుటుంబాలకు పునరావాసం మరియు నష్టపరిహారం కల్పించే చర్యలు తీసుకోవాలి.జిల్లా భవిష్యత్ అభివృద్ధి మరియు వేలాది మంది రైతుల మేలుకోసం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బిజెపి నాయకులు బలిగేరా శివారెడ్డి, దేవదాస్, మండల అధ్యక్షుడు గోపాల్ క్రిష్ణ, సంజీవ రెడ్డి ,రాజశేఖర్ శర్మ,శశి, మురళి, జగదీష్, నరసింహ, రామంజిలులు తదితరులు ఉన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లొ చిరుమామిళ్ల కోటేశ్వరరావు విజయలక్ష్మి మనవడు జగదీష్ రమ్యకృష్ణ కుమారుడు దీపు కావ్య మేనల్లుడు చిరంజీవి కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన కోటేశ్వరరావు కి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కార్తికేయ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# రాష్ట్రంలోనే తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు...

– జిల్లాల విభజన జరిగిన తర్వాత ఈ ప్రాజెక్టు జోగులాంబ గద్వాల జిల్లాలో ఉంది.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల.. బహుళార్ధక సాధక ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరులో కృష్ణ బేసిన్ పరిధిలో రాష్ట్రంలోని తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు నిర్మించారు. 1981లో రూ. 550 కోట్లతో నిర్మించారు. జలాశయం నీటి నిలువ సామర్థ్యం 9.651 టిఎంసిలు దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది కుడికాలువ పరిధిలోని గద్వాల,అలంపూర్, నియోజకవర్గాలలో 37 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఆత్మకూరు,వనపర్తి, కొల్లాపూర్,నియోజక వర్గాలలో 635 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తోంది.

# దేశాన్ని వణికించిన పహల్గాం దాడి ం హేయమైన చర్య

– అన్నెపు ప్రభు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులుప్రజా గొంతుక ప్రతినిధి, శంషాబాద్ : రాజమోని. రవీందర్ గౌడ్

జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గాం ప్రాంతంలో అమాయక ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నెపు ప్రభు తీవ్రంగా ఖండించారు. మానవత్వాన్ని మంటగలిపే హేయమైన చర్యగా ఈ దాడిని అభివర్ణించిన ఆయన, “ఇది కేవలం ప్రాణాలను మాత్రమే కాదు, దేశ గుండెను గాయపర్చే కుట్ర,” అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడమే భారతదేశం ముందున్న అత్యవసరమైన బాధ్యతగా పేర్కొంటూ, “దేశం మొత్తం ఒక్కటై ఉగ్రవాదాన్ని ఎదిరించాలి,” అని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ భద్రతను ధ్వంసం చేయాలనే శత్రు శక్తుల ప్రయత్నాలను ప్రజల ఐక్యతతో తిప్పికొట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.పహాల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, “ప్రతి బలిదానం వెనుక ఒక కుటుంబం కన్నీరు మున్నీరుగా విలవిల్లాడుతోంది. వారి బాధ మాటల్లో వ్యక్తం చేయలేం,” అని భావోద్వేగంతో స్పందించారు.ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన శక్తులను గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “దేశ శత్రువులకు కఠిన శిక్షలే సరైన సమాధానం,” అని హితవు పలికారు.ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు ఘన నివాళులు అర్పించిన అన్నెపు ప్రభు, “వీరుల త్యాగం వృథా కాకూడదు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి,” అని పేర్కొన్నారు.”దేశం గెలవాలి ం శాంతి గెలవాలి ం మన సమైక్యతే మన బలము,” అంటూ ప్రజలకు ఉద్వేగభరితమైన పిలుపునిచ్చరు



# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభకు లక్షలాదిగా తరలిరండి....వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సన్నాహక సమావేశం నేపథ్యంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం స్థానిక 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్ నివాసంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈనెల 27న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు,మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు అంశం గురించి తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో చర్చించడం జరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ కు లక్షలాదిగా తరలుదాం...విజయవంతం చేద్దాం. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.....ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి %శ% రోడ్డులో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు వరంగల్ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమంలో మంద సతీష్,పోలేపాక భాస్కర్,మైదం బాలు,కోట యాదగిరి(ఆర్.ఎం.పి),మదూరి అశోక్,లక్క సురేందర్,మహమ్మద్ అజార్,మహమ్మద్ ఫకీర్,మహమ్మద్ అజీజ్,బొల్లం సంజీవ్,మైదం వంశీ,మైదం బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సిల్వర్ జూబ్లీతో కాంగ్రెస్ ఖతం

–కెసిఆర్ గళం బలం బలగం తెలంగాణ ఏడాదిన్నర పాలనలో ఆగమైన తెలంగాణ కెసిఆర్ కం బ్యాక్ అంటున్న తెలంగాణ ప్రజలు వరంగల్ తూర్పు 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ జిల్లాలో ఈ నెల 27న,తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు మొదలైందని,స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందని వరంగల్ తూర్పు 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ పేర్కొన్నారు.ఏడాదిన్నర కాలంలోపే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని అన్నారు.కేసీఆర్ కం బ్యాక్ అంటూ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఎందుకంటే మంట కలిపిన మహాలక్ష్మి స్కీమ్,రుణమాఫీ,రైతుభరోసా పై రైతుల్లో తీవ్ర ఆందోళన,గుండెలు పిండిన గృహజ్యోతి,జాడలేని ఇందిరమ్మ ఇండ్లు,ఉసెత్తని ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం,పేరుకే రాజీవ్ యువ వికాసం,ఉన్న స్కూళ్లకే మౌలిక సదుపా యాల దిక్కు మొక్కు లేదు.ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్,చెరిగిపోయిన చేయూత ఇలా ఆరు గ్యారెంటీలను అటక మీదకు ఎక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని మహమ్మద్ అలీ పేర్కొన్నారు.

# ఫ్లెక్సీలు చింపడం లాంటి చిల్లర పనులు మానుకోవాలి

–బిఆర్ఎస్ శ్రేణులు ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే కాంగ్రెస్ నాయకుల మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు చింపుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని అత్యుత్సాహం చూపించి ఫ్లెక్సీలు చింపివేయడం, తొలగించడం లాంటి పనులను చేస్తూ బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులపై రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తూ రజతోత్సవ వేడుకలను భంగపరచామని శునకానందం పొందవచ్చు గాని, తెలంగాణ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ పై ఉన్న ప్రేమ, మా ఆ పార్టీపై ఉన్న ప్రేమ, నమ్మకాన్ని తగ్గించలేరని, తెలంగాణ బంగారు భవిష్యత్తుకు బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అర్ధరాత్రి సమయంలో డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది చింపివేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తా లో ధర్నా నిర్వహించారు.అనంతరం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ లకు చెందిన ఉప కమిషనర్లను కలిసి అర్ధరాత్రి వేళలో ఫ్లెక్సీలను చింపిన ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ ఉద్యమ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు మైళ్ళు రాళ్లు విద్యార్థులు...

–కృష్ణవేణి కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక ):

సంస్కృతి.. నైతిక విలువలే పునాది...స్నేహపూర్వక క్రమశిక్షణ...ఈ విశాల ప్రపంచంలో ఎక్కడైనా,ఏ పరిస్థితిలోనైనా...గౌరవప్రదంగా బ్రతకటానికి కావలసిన జీవిత పాఠాలు...జీవన పోరాటంలో ఎదురయ్యే ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే పోరాట పటిమ గల సైనికులుగా తీర్చిదిద్దడం... గలగల పారే సెలయేరులా...స్వచ్ఛమైన ఆలోచనలు...ఇవే మీ పిల్లల భవిష్యత్తుకు మైలురాళ్లు...” ఇవి శ్రీ కృష్ణవేణి కళాశాలలో పుష్కలం.ఇక నిర్ణయం మీది అన్నారు.





# లేబర్ కార్డు ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్ర గ్రామ పంచాయతీ ఆవరణలో లేబర్ కార్డు ఉన్నవారికి ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షలు క్యాన్సర్ హెచ్ ఐ వి థైరాయిడ్ బిపి కిడ్నీ కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు నౌండ్ల రాకేష్ సి. ఎస్. సి. హెల్త్ కేర్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో 20 మందికి పైగా పరీక్షలు నిర్వహించినారులేబర్ కార్డు ఉన్న వారందరికీ సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి చంద్రారెడ్డి మాట్లాడుతూ,, లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది భూసారపు రాజు ,గడ్డం రాజు తదితరులు ఉన్నారు.



# పలువురికి ఎల్ఓసి అందించిన

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని కొర్విపాడు గ్రామానికి చెందిన పెద్ద రామోజీరావు ఆపరేషన్ కొరకు ? 3,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీ అందజేశారు.నేడు అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని మద్దూరు గ్రామానికి చెందిన చెన్నప్ప ఆపరేషన్ కొరకు ? 4,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీ అందజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆది శిలాక్షేత్రమైన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి నేతృత్వంలో ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారి అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుమ్మరి కంటయ్య కుమారుడు కుమ్మరి నరసింహులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించిన కుమ్మరి నరసింహులుకు దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభను బహిష్కరించండి

-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకొట్ల యాకుబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజా సొమ్మును పందికొక్కుల్లా దోచుకుతిని 1000 ఏళ్ల చరిత్ర ఉన్న వరంగల్ మహా నగరాన్ని విచ్ఛిన్నం చేసిన బిఆర్ఎస్ నిర్వహిస్తున్న రజతోత్సవ సభను ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకొట్ల యాకుబ్ పిలుపునిచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నారని విమర్శించారు.1000 కోట్లతో బిఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించడంలో పెద్ద కుట్ర దాగి ఉందని సభ నిర్వహణపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం రోజుకు 18 గంటలు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ను సామూహిక బహిష్కరణ చేయాలని కలకోట్ల యాకుబ్ పిలుపునిచ్చారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను..

జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు,
జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్ర భుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ధర ణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపా రు.కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవ లు, రిజిస్ట్రేషన్, ముటేషన్,నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు,వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపా రు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీ ని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు.భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవ చ్చని,ఏదై నా సమస్య పరిష్కారా నికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తా రని తెలిపారు.ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు భూభారతి చట్టం - 2025 ద్వారా రైతులకు తహసీ ల్దార్ నుండి ఆర్డీఓ,ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు.భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడు వులోపు పరిష్కరించడం జరుగు తుం దని తెలిపారు.గట్టు మండలంలో జిల్లా లోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చిన ప్పటికీ, వాటిలో 90 శాతం సమస్యలను పరిష్కరించామని,మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు.గ్రా మ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరిం చేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు.అవగాహన సదస్సుల అనంత రం అధికారులు గ్రామాల వారీగా రెవె న్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూసమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అను మా నాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గట్టు తహసీల్దార్ సలీముద్దీన్,ఎంపీడీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి/దోమకొండ ప్రతినిధి.కరుణాకర్.

పత్రిక ప్రకటన కామారెడ్డి - తేది 26.4.2025రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు. చేయాలి. రాజకీయ నాయకులు జోక్యం ఉండకూడదు. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.
పత్రిక ప్రకటన కామారెడ్డి - తేది 26.4.2025

అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రం లోని షేక్ అల్మా బేగం, భర్త - సద్దాం పాషా ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లల కుటుంబాలతో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ కవర్స్ లతో కప్పబడి ఉన్న ఇంటిలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది ఉన్నారు.



# ఎన్టీఆర్ కీర్తి పురస్కారానికి ఎంపికైన

ధరావత్ బాల్సన్ నాయక్ ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 26)సూర్యాపేట:

మాతృభాష సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా లలిత కళలు సామాజిక సేవ, వైద్య విద్యా, కళా, జర్నలిజం, ఉద్యోగ రంగాలలో చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వారి గుండెచప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా యుగానికి యుగపురుషుడు ప్రముఖ సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారానికి ఎంపికైనట్లు మాజీ టిటిడి బోర్డు సభ్యులు,హిందూ ధార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ధరావత్ బాల్సన్ యక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన బిడ్డగా హిందూ ధార్మిక, విద్యా, సామాజిక ఆర్థిక సంక్షేమ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారానికి ప్రధమంగాఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల మిత్రులు,గిరిజనులు, శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చేనెల మూడో తారీఖున విజయవాడ హొటల్ ఐలాపురంలో జరిగే కార్యక్రమంలో జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నట్లు పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవం ఎవరి కోసం...దేనికోసం.. ?

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ –బిఆర్ఎస్ నాయకులు ఈ కింద ప్రశ్నలకు సమాధానం చెప్పండి.
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



1.దళితున్ని ముఖ్యమంత్రి చేసినామని చెప్పేందుకా... ?
2.దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించినందుకా...?
3.దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?
4.గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?
5.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పేందుకా.. ?
6.ముస్లీం లకు 12 శాతం రిజర్వేషన్లు ఇచ్చినందుకా... ?
7.నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చినందుకా... ?
8.తెలంగాణ యువతకు కాకుండా తన కుటుంబంలో అందరికి కొలువులు ఇచ్చినామని చెప్పేందుకా... ?
9.ప్రగతి భవన్ కి ఎవరిని రానియకుండా ప్రజలను కలవకుండా పాలించినందుకా.?
10.నేరేళ్ళ లో దళిత యువకులను చిత్ర హింసలు పెట్టినందుకా.. ?
11.ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకా...?
12.తెలంగాణలో మహిళల మీద దాడులు జరుగుతుంటే మౌనంగా ఉన్నందుకా...?
13.బిఆర్ఎస్ నాయకుల వారసులు మహిళల మీద దాడులు చేస్తే కాపాడినందుకా...?
14.ఇసుక దందా చేసి వేల కోట్లు కాజేసినందుకా...?
15.గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వనందుకా... ?
16.సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులకు బిల్లులు ఎగ్గొట్టినందుకా...?
17.గ్రూప్ 1 పరీక్ష నిర్వహించనందుకా... ?
18.డి ఎస్ సి ద్వారా టీచర్ల కొలువులు ఇవ్వనందుకా...?
19.ఇంటర్ విద్యార్థులు 20 మందిని పొట్టన పెట్టుకున్నందుకా...?
20.పదవ తరగతి పరీక్ష పత్రాలు లీక్ చేయించినందుకా..?
21.ప్రభుత్వ కొలువల ప్రశ్నా పత్రాలు లీక్ చేసినందుకా..?
22.మిషన్ భగీరథ ద్వారా దోచుకున్నందుకా...?
23.కాళేశ్వరం మేడిగడ్డ పేరిట లక్ష కోట్లు దోచుకున్నందుకా...?
24.ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేయించుకున్నందుకా...?
25.కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకున్నందుకా...?
26.ఈ కార్ రేస్ ద్వారా కేటీఆర్ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించినందుకా..?
27.అధికారం అడ్డంపెట్టుకుని అందరి ఫోన్ లు ట్యాపింగ్ చేసినందుకా...?
28.డ్రగ్స్,గంజాయి,బెట్టింగ్ మాఫియాను నడిపినందుకా...?
29.ఎస్సీ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించినందుకా...?
30.దళిత ఉప ముఖ్యమంత్రి రాజయ్య ను బర్తరఫ్ చేసినందుకా...?
31.భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చాలని అన్నందుకా... ?
32.ప్రభుత్వ ఉద్యోగులకు 15 వ తారీకు తరువాత జీతాలు ఇచ్చినందుకా...?
33.మిషన్ కాకతీయ పేరిట కమీషన్ లు మింగినందుకా...?
34.తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వనందుకా.. ?
35.తెలంగాణ మలిదశ ఉద్యమకారులను నట్టేట ముంచినందుకా.. ?

పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించామని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం.అసలు టిఆర్ఎస్ పార్టీ ని బిఆర్ఎస్ గా మార్చి 3 ఏళ్లు అలాంటప్పుడు 3వ సంవత్సరం కావాలి కానీ టిఆర్ఎస్ పార్టీ 22 ఏళ్ళు కలిపి 25 ఏళ్ళు అంటే ఎలా...?యావత్ తెలంగాణ సమాజం ఆలోచించాలి ఫామ్ హౌస్ లో ఉండి అసెంబ్లీ కి రాని ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్,ఆయన కొడుకు కేటీఆర్,హరీష్ రావు తుపాకీ రాముడు మాటలు విని మీ సమయం వృధా చేసుకోకండి.అని కలకోట్ల యాకూబ్ అన్నారు

# పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి...

కలెక్టర్ బి.యం సంతోష్ అంగన్వాడీ టీచర్‌లకు, ఆదేశించారు.
విద్య మొరుగైన మౌలిక వసతులు నించాలని జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ అన్నారు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు,తల్లులు,బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలిం చి, మొబైల్ యాప్‌ను చెక్ చేశా రు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు, బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు.పిల్లలను ఆంగ్లం అక్షరమాల,తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు.పిల్లలు బాగా చెప్పారు, వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు. పోషన్ ట్రాకర్,ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం,మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, అస్పిరేషన్ బ్లాక్ ఫెల్లో అఫ్జల్ అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గెలిచిన రోజు నుండి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ తొత్తు రాజేష్ నాయక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా పాలనాపరమైన విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవహేళనగా మాట్లాడిన రాజేష్ నాయక్ పై పోలుసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కొ ఆర్డినేటర్ అడుప మహేష్ 14 డివిజన్ ఏనుమాముల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండిపడ్డారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇలాంటి వ్యక్తులు సోషల్ మీడియాలో రూమర్లు సృష్టిస్తూ ప్రభుత్వం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మహిళ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# దోమకొండ. బీబీపేట. మండల కేంద్రాలలో భూభారతి. కార్యక్రమం లో. పాలొగొన్న. జిల్లా కలెక్టర్.

కామారెడ్డి /దోమకొండ. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.పత్రిక ప్రకటన కామారెడ్డి – తేది 26.4.2025




14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారంబీబీపేట్, దోమకొండ మండల కేంద్రంలోని రైతువేదిక లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చుని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చుని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చుని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చుని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చుని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రొవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చుని తెలిపారు.అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు.బీబీపేట్, దోమకొండ లోని పలువురు రైతులు మాట్లాడుతూ, ధరణీ వలన రైతులు సమస్యలను ఎదుర్కొన్నారని, సమస్యలు ఉత్పన్నమైనవని తెలిపారు. రైతుల సంక్షేమం దృశ్య ప్రభుత్వం భూ భారతి చట్టం సరళీకృతం చేసిందని తెలిపారు.ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన వారికి శాలువాతో సన్మానం...

మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణమ్మ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక):



గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం,రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ,విద్యార్థినులు మొన్న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించచిన వాగ్దేవి జూనియ ర్ కళాశాల విద్యార్థి కి మరియు గతం లో విశ్వభారతి స్కూల్లో చదివిన విద్యార్థి , విద్యార్థినిలకు ఇంటర్మిడియట్ లో జిల్లా స్థాయి లో ప్రథమ ర్యాంక్ లు సాధించినందుకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె .అరు ణమ్మ గారు శాలువ తో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.... ఉత్తమ ర్యాంక్ సాధించడం తో పాటు ఇంకా భవిష్యత్ లో మంచిగా చదివి ఉన్నత పదవులు పొందాలని జోగులంబా గద్వాల జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా సీనియర్ నాయకులు రఘు గౌడ్,విశ్వభారతి తిరుమల్, కె.కె.రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా ముగిసిన గ్రేస్ టెంపుల్ చర్చ్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,( ఏప్రిల్ 26)సూర్యాపేట :




జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల గ్రేస్ టెంపుల్ చర్చ్ 17వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి.గ్రేస్ టెంపుల్ చర్చ్ లో మూడు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.ఈ వేడుకలకు పలువురు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ఏసుక్రీస్తు ప్రభువు జీవనం ఆదర్శమని, బోధనలు ఆచరణీయమని అన్నారు.సర్వ మానవాళి శ్రేయస్సును ఏసు ప్రభువు కోరుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ టెంపుల్ ఫౌండర్ అపో పి.ఏసురత్నం, ప్రెసిడెంట్ రెవ.డా.పి.సామ్మెల్ కిరణ్, సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమస్ఫూర్తిని రగిలించిన గులాబీ జెండా



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి– వీరారెడ్డి ఆధ్వర్యంలో చలో వరంగల్ టిఆర్ఎస్ పార్టీ వేడుకలకు మధిర మండలం వంగవీడు గ్రామం ముస్తాబౌతుంది..ఈ వేడుకల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా పార్టీ జెండా దిమ్మెకు బిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగును వేస్తూ తాజా మాజీ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ నాయకులను కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఉద్యమస్ఫూర్తిని రగిలించిన జెండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జెండా అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా తెలంగాణ అభివృద్ధిని గత పదేళ్ల కాలంలో ఉరుకులు పెట్టించినది ఈ జెండా అని ప్రజాసంక్షేమాన్ని విస్మరించే ప్రభుత్వాలను నిగ్గదీస్తూ తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని అందించే విధంగా పాలకుల మెడలు వంచేది ఈ జెండానేనని తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా రక్ష ఈ జెండాఅని ఇంతటి ఘనచరిత్ర కలిగిన ఈ జెండా మన జెండాను గులాబీ జెండా రజతోత్సవ వేడుక పండుగకు మన వంగవీడు గ్రామం నుంచి భారీగా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లి ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గుడిద కృష్ణయ్య మాజీ వార్డ్ మెంబెర్స్ మోదుగు సంపత్ తోటపల్లి ఏసోబు మరియు గ్రామ శాఖ నాయకులు వివిధ హొదాల్లో ఉన్న నాయకులు తెరాస కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ రజత్సవ సభకు తరలిరండి




ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... నేను సైతం కేసీఆర్ గులాబీ సైన్యంలో సైనికుడిగా ఒక్కొక్క అడుగులో అడుగులు వేస్తూ కేసీఆర్ పిలుపును అందుకొని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తూ అంచలంచెలుగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ప్రయాణించి కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఓచుడో అనే నినాదంతోటి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, కేసీఆర్ నాయకత్వంలో ఈ తెలంగాణరాష్ట్రంలో ప్రజలకు ధైర్యాన్ని నింపి వారి కష్టాలను వారి కన్నీళ్లను తుడిచిన మహా నాయకుడు కేసీఆర్ గారు, దేశంలో ఎక్కడ లేని విధంగా కరువుతో తాండవిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని రైతులకు నీళ్లు లేక వ్యవసాయం ఎండిపోయి ఏడు గంటలు కరెంటు రాక రాత్రుల్లో బోర్ల బావుల దగ్గర పండుకొని పాముకాట్లకు చనిపోయిన ఎందరో రైతులకు ఆత్మఘోష విన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంబడే రైతులకు 24 గంటల ఉచిత కరెంటును కృష్ణా గోదావరిలా నీళ్లను సముద్రపు పాలు కానీయకుండా కాళేశ్వరం తో పాలమూరు ఎత్తిపోతల పథకాలతో లక్షలాది ఎకరాల బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చిన కేసీఆర్ పాలన త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేక ఐదు ఆరు కిలోమీటర్లకు దూరంలో బావుల నుండి బిందె మీద బిందె నీళ్లను ఎత్తుకొని తీసుకువచ్చే గిరిజన లంబాడి మహిళల గోసాలను చూసిన కేసీఆర్ మిషిన్ భగీరథ పేరు మీద ఇంటి ఆకిట్లోకి నల్లాలను తీసుకువచ్చిన మహా నాయకుడు కేసీఆర్ వ్యవసాయానికి గిట్టుబాటు ధర లేక వ్యవసాయం చేసుకోవడానికి రైతుల బ్యాంకులు అప్పులు ఇవ్వక సావుకారుల దగ్గర పది రూపాయల మిత్తితో అప్పు తీసుకుని రైతు అప్పు తీర్చలేక గోసపడుతుంటే వారి కోసం అర్థం చేసుకున్నా రైతు బాంధవుడు కేసీఆర్ ఎకరానికి పదివేల రూపాయలతో ప్రతి సంవత్సరము రైతు బంధువులు ఇచ్చి వారికి ఆత్మబంధువు అయినాడు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా పెత్తనం తెలంగాణ ప్రజల పైన పడి వారిని దోచుకు తింటే నీళ్లు నిధులు నియామకాలు లేక పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల లంబాడీలు మా తండాలో మా రాజ్యం కావాలి మేమెంత మంది ఓ మాకంత వాట కావాలి మా గ్రామపంచాయతీలను గ్రామాల నుండి వేరు చేయాలని చెప్పి పోరాటం చేస్తే మా తండాలో మా రాజ్యం గిరిజన తండాలను గ్రామపంచాయతీలు గుర్తించిన మహా నాయకుడు కేసీఆర్ అమ్మాయి పుడితే కట్నం ఇవ్వాల్సి ఉంటుంది అందుకోసమే అమ్మాయి పుడితే చంపేయాలని అమ్మేయాలను అనే స్థాయి లంబాడీలకు భరోసనిస్తూ అమ్మాయిలను చంపకూడదు నేను ఉన్నాను ఒక మేనమామగా వారి పెళ్లికి నేను పెళ్లిళ్లు చేస్తాను అని భరోసా కల్పిస్తూ కళ్యాణ లక్ష్మితో ముందుకు వచ్చి వేలాదిమంది గిరిజన అమ్మాయిలను పెళ్లి చేసిన ఒక మేనమామగా కేసీఆర్ కురుస్తున్నారు. 200 పెన్షన్తో ఏమి రాక కనీసం బీడీ కట్ట తెచ్చుకుని స్థితిలో లేని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు భర్తలు లేని ఆడపిల్లలకు బీడీలు చుట్టే మహిళలకు ఒంటరి మహిళలకు నేనున్నాను అంటూ 200 రూపాయల పెన్షన్ను రెండు వేల రూపాయలకు పెంచిన మహా నాయకుడు వారి పెద్ద కొడుకుగా వారికి భరోసానిచ్చి ?4,000 ఇచ్చిన వృద్ధుల పెద్ద కొడుకు కేసీఆర్ గారు ఇలా ఎన్ని చెప్పినా తక్కువని అందుకే మళ్ళీ రావాలి కారు మా సారు మళ్ళీ రావాలి సర్కారు కేసీఆర్ సర్కారు అందుకే రేపు జరగబోయే 25వ రథోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్న మీ అందరికీ ఉద్యమ ఉద్యమ కారుని వందనాలు,, 2001 నుండి (టిఆర్ఎస్)బి అర్ ఎస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులకు కార్యకర్తలకు గులాబీ సైనికులకు పేరుపేరునా టిఆర్ఎస్ పార్టీ 25వ రజోత్సవం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను..




# సిల్వర్ జూబ్లీ ఉత్సవాలపై అక్కసు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 26,బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, పటాన్చెరు బిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయబడ్డాయి.అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా, జిహెచ్ఎంసి డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌ను రంగంలోకి దించి, అనుమతుల పేరుతో ఆ బ్యానర్లు, పోస్టర్లను బలవంతంగా తొలగించారు."బ్యానర్లు వేయడానికి అనుమతి లేదు" అనే మాటను సాకుగా చేసి, ప్రథ్వీరాజ్ ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకొని అక్కడి నుంచి తరలించారు.ఇది పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం కింద పరిగణించబడుతోంది. ప్రజల నుండి భారీ స్పందన లభిస్తుండటాన్ని చూసి, ప్రభుత్వం అనవసరంగా అసహనం ప్రదర్శిస్తోందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం దీని ఖండన చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతుల్లో కొనసాగించే కార్యక్రమాలను అడ్డుకోవడం దురదృష్టకరమని పేర్కొంది.ఈ చర్యలు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలపై ప్రజల ఉత్సాహాన్ని ఏమాత్రం తగ్గించలేవని, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది.



## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా

# అభిమానం మళ్ళీ చిగురిస్తోంది!

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) స్వ రాష్ట్రం కోసం పుట్టిన జంట పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన గౌరవజెండా %–% మన గులాబీ జెండా.ఈ గర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్, మహేశ్వరం నియోజకవర్గం మాజీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో గులాబీ జెండాను ఉత్థానంగా ఆవిష్కరించారు బిమాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %–% "తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం పరంగా దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి ఒక్కరూ రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములై ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు.ఓరుగల్లు మహాసభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన ఆమె, భారీ బైక్ ర్యాలీకి శ్రీకారం చుట్టారు. పట్టణ వీధుల్లో భారీ సంఖ్యలో యువతీ యువకులు బైక్ లపై తెలంగాణ నినాదాలతో ఊరేగిపోగా, ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహభరితంగా జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అంకి రెడ్డి , రాష్ట్ర సీనియర్ నాయకులు సాజిద్, రాగం ఎల్లయ్య యాదవ్ , మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ గౌని శ్రీనివాస్ గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్ వుత్తుపల్లి శ్రీనివాస్ ,సుశీల రెడ్డి , రాజేష్ గౌడ్ , కొండా గిరి గౌడ్ ,రిషి , గోవర్ధన్ రెడ్డి ,జహీర్ ,ప్రత్యుష్ ,రాగం సునీల్ యాదవ్ ,కడారి రాజు యాదవ్ ,ఆకుల అరుణ్ కుమార్ , కిరణ్ , సాయి కిరణ్ ,రాగం సురేష్ యాదవ్ ,ఫయాజ్ , కట్ట ప్రవీణ్ ,తేజ ,సాలమ్మ ,రజాక్ ,సాజిద్, రాజశేఖర్ , గుఫ్రాన్ ,భాగ్య లక్ష్మి , మదర్ ,బాలరాజ్ సుధ ,శృతి , జహంగీర్ ,నరేశ్ గౌడ్ , యాదగిరి , దేవరాజ్ , శివ ముదిరాజ్ , ఏలాద్రి ,కిషోర్ , మురళి ,తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆపన్నహస్తం

# సీఎంఆర్ఎఫ్ : కేఎల్ఆర్

## మహేశ్వరం నియోజకవర్గ 40 మందికి అందజేత

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్స్ అందిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో పలు కారణాలతో అనారోగ్యం పాలైన బాధితులకు నేరుగా 40మందికి కేఎల్ఆర్ అందజేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు నిధులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చెక్కులు అందిస్తున్నామని కిచ్చెన్నగారు తెలిపారు.పేదలకు ఆపన్నహస్తంగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని లక్ష్మారెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్ పెహల్గామ్ దాడికి కారకులైన వ్యక్తులను శిక్షించాలి.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 26)సూర్యాపేట:జమ్మూ కాశ్మీర్ లోని




పెహల్గాం వద్ద ఏప్రిల్ 22న పర్యాటకుల పై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు జరిపిన కాల్పులలో 26 మంది పర్యాటకులను హతమార్చిన దుర్మార్గ సంఘటనను శనివారం జిల్లా కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ జిల్లా కేంద్రంలో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాద దాడికి కారకులైన వ్యక్తులను, సంస్థలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.ఈ నిరసన ప్రదర్శనలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆర్, దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, బి, ఆడం, వి, రమేష్, డీలాలు కే పాండురంగ చారి, కే, జ్యోతి కే బాల సైదిరెడ్డి, ఎం, రవీందర్, ఎన్, సాంబయ్య, డి, శ్రీనివాస చారి, ఎన్, వెంకటేశ్వర్లు, సిహెచ్, గోవింద్ ,జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

## కెసీఆర్ సైకత శిల్పాన్ని వేయించిన
# ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా కెసిఆర్ సైకత శిల్పం**

**అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్**



షాద్ నగర్/ఏప్రిల్ 26/ప్రజా గొంతుకపూరీ గోల్డెన్ బీచ్, ఒడిశా:బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) పై ఉన్న అమితమైన అభిమానంతో, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ప్రత్యేక సైకత శిల్పాన్ని రూపొందించారు.పూరీ గోల్డెన్ బీచ్‌లో ప్రముఖ సైకత శిల్పకళాకారుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిల్పంలో,"కెసిఆర్ మా కోసం నువ్వు నిలబడ్డావు.. నీ కోసం మేము నిలబడతాం" అనే సందేశాన్ని,ప్రతిబింబింపజేశారు.బీఆర్ఎస్ 25 ఏళ్ల గొప్ప ప్రస్థానం, ఉద్యమ జ్ఞాపకాలు ఈ శిల్పంలో చక్కగా,ప్రతిఫలించాయి.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రియేటివిటీని, భావోద్వేగాన్ని అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్."కల్లు చెమర్చించేలా ఉన్నది ఈ సైకత శిల్పం. పార్టీ స్ఫూర్తిని ప్రజల్లోకి చాటి చెప్పే ప్రయత్నం ప్రశంసనీయం" అని కెటీఆర్ వ్యాఖ్యానించారు.ఒడిశా పూరీ బీచ్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి చేసిన నిస్వార్థ సేవకు గుర్తింపుగా కెసిఆర్ సేవలను అందరికీ గుర్తు చేయాలనే ఉద్దేశంతో ఈ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశాం. ఇది మా గౌరవం, గర్వం" అని పేర్కొన్నారు.




## లాంగ్ టర్మ్ పేరుతో నడుపుతున్న
# ఇంటర్మీడియట్ కళాశాలపైచర్యలు తీసుకోవాలి..




ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ఖమ్మం నగరంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లెనిన్ నగర్ పార్టీ ఆఫీసులో పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది..ఈ సందర్భంగా. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిజి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేటు పాఠశాలలు కళాశాలలకు సెలవులు ప్రకటించిన ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు లాంగ్ టర్మ్ పేరుతో ఇంటర్మీడియట్ సెకండియర్ క్లాసులను నడుపుతున్నారు విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ, ఎస్ ఆర్, న్యూ విజన్ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి అని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం నర అయినప్పటికీ ఇంతవరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం అన్నది చాలా సిగ్గు చోటు మరోపక్క విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యం వీటిపై చర్యలు తీసుకోకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చూస్తా ఉంది ఎండలు తిరువతంగా ఉండటం వల్ల మరి పక్క సెలవులు ప్రకటించిన విద్యార్థులకు లాంగ్ టర్మ్ పేరుతోనే విద్యాసంస్థలు కొనసాగిస్తున్నారు వీటిలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు అనుమతులు లేకుండా నడిపిస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. అద్దె భవనాలు తో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు నాయకులు సాగర్ భాను గాంధీ సంపత్ పాల్గొన్నారు..



## ఉత్తమ పలితాలు సాధించిన
# బి సి వసతి గృహ విద్యార్థులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)మంచిర్యాల రాష్టంలో బి సి వసతి గృహాలలో ఉంటూ విద్యానభ్యసించి ఇంటర్మిడియేట్ లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హరిత ప్లాజా టూరిజం భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పదివేలు నగదు, మెమెంటో తో పాటు ఆప్రిషియేషన్ సర్టిఫికేట్ లు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి, శ్రీధర్ బీసీ కమిషనర్, బాలమాయ దేవి అడిషనల్ డైరెక్టర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో మంచిర్యాల జిల్లా నుండి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం,బాలికల వసతి గృహం నుండి ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన గురుండ్ల రవీందర్, ఎన్.అభినయ రాష్ట్ర స్థాయిలో సన్మాన కార్యక్రమానికి ఎన్నికైనట్లు వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మోసిన్ అహ్మద్ తెలిపారు.బిసి వసతి గృహ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావటం పట్ల వసతి గృహ సంక్షేమ అధికారులు, మోసిన్ అహ్మద్, సుధాలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.

## మర్డర్ కేసు లో వీడిన మిస్టరీ,
# నలుగురు నిందితులు అరెస్ట్




ప్రజా గొంతుక(జోగులాంబ గద్వాల జిల్లా)అక్రమ సంబంధమే హత్యకి కారణమని తేల్చిన పోలీసులు. 19-04-2025 రోజు మధ్యాహ్నం గట్టు మండలం బసాపురం శివారులో ఇసుకదు గుంతల కొరకు పనులు చేసే దగ్గర మట్టి కుప్ప నుండి దుర్వాసన వచ్చి పరిశీలించగా గుర్తు తెలియని శవం అనుమానస్పద స్థితిలో కనిపించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.కేటీదొడ్డి మండలం బసాపురం శివారులో మృతి చెందిన వ్యక్తి మద్దెల బండ కుర్వ నర్సింహులు (28) భార్య పద్మమ్మ వరుసకు మామ అయినా అంజలప్పతో వివాహేతర సంబంధం పెట్టుకొని మరో ఇద్దరు సహాయంతో గొంతుకోసి హత్యకు పాల్పడినట్లు నిర్ధారించిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు

# బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో /ఏప్రిల్ 26(ప్రజా గొంతుక)నేను కొనుగోలు చేసింది 400 గజాలు కాదు.. కేవలం 196 గజాలే. అది కూడా పూర్తిగా లీగల్‌గా. ఒకవేళ తప్పు చేసి ఉంటే, గ్రామ బొడ్రాయి దగ్గర ఏ శిక్షకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు . కంసాన్పల్లి గ్రామ నివాసి మున్నా. శనివారం ఫరూక్‌నగర్ మండలం కంసాన్పల్లిలో గ్రామస్తులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమై ఉన్నాయి అని మండిపడ్డారు. మీ వ్యాపార ప్రయోజనాల కోసం మీరు పార్టీలు మారినా, మేము కాదు. మేము ప్రజల కోసం పని చేసే కార్యకర్తలమూ, పార్టీ పట్ల నిబద్ధత గలవాళ్లం అన్నారు మున్నా.2013లో అబ్దుల్లా షరీఫ్ నుంచి 196 గజాల స్థలాన్ని లీగల్ డాక్యుమెంట్స్‌తో కొనుగోలు చేసినట్లు మీడియాకు డాక్యుమెంట్లు చూపించారు. దీన్ని 400 గజాల కబ్జాగా చిత్రీకరించడం అసత్యప్రచారం. నరేందర్ రెడ్డికి అన్ని వివరాలు తెలిసే ఉన్నాయి. అయినా ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసమే ఇలా చేస్తూ నా పేరు నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు.నరేందర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం 76 లక్షలు ఖర్చుపెట్టినట్టు చెబుతుండటం అవాస్తవమని, వాస్తవానికి ఆ డబ్బులు ఎన్నికల్లో గెలుపు కోసమే పెట్టారన్నది స్పష్టం చేశారు. మీరు తయారు చేసిన దొంగ డాక్యుమెంట్ల వల్ల గ్రామ యువత కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఇదంతా మీ వల్లే జరిగింది.. ఇప్పుడు నన్నే నిందించడం అన్యాయం అని ఆరోపించారు.మీ వెంచర్లలో 10 శాతం భూమిని ఎక్కడిచ్చారో చూపించండి. లేకపోతే మీ్ట నిందలు పక్కన పెట్టండి. చెరువులు, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి లాభపడినవారే మీరు అని తీవ్రంగా మండిపడ్డారు.నరేందర్ రెడ్డి కుటుంబం పూర్వంలో చేసిన సేవలకు గౌరవం ఉందన్నా, ప్రస్తుత పద్ధతులు మంచివి కావని ఆయన సూచించారు. ప్రజల సమస్యలు, గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలనే ఉద్దేశం ఉంటే అందరితో కలిసి చేయాలి. అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తే ఊరు నమ్మదు అని మున్నా స్పష్టం చేశారు.



# 855 సీసీ కెమెరాలు
# ప్రారంభోత్సవం

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు చేతుల మీదుగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ వైఎఆర్ గార్డెన్స్ లో జరిగిన రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు చేతుల మీదుగా మహేశ్వరం జోన్ లో ఏర్పాటు చేసిన 855 సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డి, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి అధికారులు, నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బొర్రా జగన్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు.

## ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన చౌటుప్పల్
# వ్యవసాయ మార్కెట్ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం తో కలిసి వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో దాదాపుగా 20 సంవత్సరాల క్రితం సుమారుగా 15000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగింది. ఇప్పుడు అది రిపేర్ కి వచ్చింది. మరియు రోజువారి రైతులు మార్కెట్ యార్డ్ కు ఎక్కువగా రావడం వలన నీరు కూడా సరిపోవడం లేదు కావున సుమారు 40000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ తో పాటుగా బోర్వెల్లు నిర్మించవలసిన అవసరం ఉన్నదని కావున దీనిదిన చౌటుప్పల్ మార్కెట్ పరిధిలోని పిల్లాయిపల్లి కాలువ వలన రైతులు ధాన్యం పంటను అధికంగా పండించటం వలన మార్కెట్ యార్డుకు అధికంగా ధాన్యం వచ్చుచున్నది.కావున మార్కెట్ యార్డులో ఉన్నటువంటి సిసి సరిపోవటం లేదు నూతనంగా సీసీ నిర్మాణం చాలా అవసరం ఉన్నది.మార్కెట్ యార్డులో గతంలో చేసిన సిసి గుంతలు లు పడడం వలన సిసిని రిపేరు చేయవలసి ఉన్నది.మరియు చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతు విశ్రాంతి భవనం లేక రైతులు చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది ప్రస్తుతం ఉన్న పాతకార్యాలయం భవనమును రైతు విశ్రాంతి భవనంగా మార్పి వేసి సిబ్బందికి మార్కెట్ పాలకవర్గానికి నూతన భవనం నిర్మించవలసిన అవసరం ఉన్నది.కావున మా యొక్క వినతిని పరిశీలించి తమరు చౌటుప్పల్ మార్కెట్ యార్డుల రైతుల సౌకర్యార్థం నూతనముగా ఒక వాటర్ ట్యాంకు,బోర్వెల్ ,రైతులు ధాన్యం ఆరబెట్టుకునే సీసీ నిర్మాణం, సీసీ రిపేర్ మరియు నూతన కార్యాలయం నిర్మాణ మంజూరు పై తగు సిఫారసు చేయగలరని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో బోయ వెంకటేశం కరంటోతు శంకర్ ఢిల్లీ చంద్రకళ చెప్పిడి సంజీవరెడ్డి కాటేపల్లి నవీన్ గౌడ్ మహమ్మద్ గౌస్ ఖాన్ చిమ్ముల వెంకటరెడ్డి పబ్బు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ లో-వోల్టేజ్
# సమస్యనుపరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరుతూ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శనివారం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ సరఫరా లో నిరంతర ఆటంకాలు సంభవిస్తున్నాయని, ప్రతి గ్రామంలోనూ లో వోల్టేజీ సమస్య ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు తెలిపారు. కావున ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా సత్వరమే తగు చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, మెట్టుపల్లి నటరాజ స్వామి, సీనియర్ నాయకులు శిరపు అప్పలరెడ్డి,టీపీసీసీ మీడియా %&% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా,డింగి సందీప్ రెడ్డి,అల్లాడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో 105వ వారం
## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ



శంషాబాద్, ఏప్రిల్ 26, (ప్రజా గొంతుక ప్రతినిధి): శంషాబాద్ ఓల్డ్ గొల్లపల్లి రోడ్డులో వైఎస్ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం 8:30 గంటలకు 105వ వారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు భక్తులకు పిలుపునిస్తూ, కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ హనుమంతుని అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ, శంషాబాద్ జై శ్రీరాం సిద్ధు ముదిరాజ్ భక్తులను ఆహ్వానించారు

# రజతోత్సవమా..? రక్తదాహమా..?
## ఉద్యమకారుల పై కేసీఆర్ పెట్టిన కేసులు ఎత్తివేయాలి




హైదరాబాద్ ఏప్రిల్ 26 ప్రజా గొంతుక డెస్క్. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల ఆశయాలను తుంగలో తొక్కి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధపడ్డ ఉద్యమకారుల గొంతులు నొక్కి , అక్రమ కేసులు మోపి జైళ్లలో నిర్బంధించితెలంగాణను లక్షల కోట్ల అప్పుల్లో ముంచింది చాలక, మరోసారి నమ్మించి, తడి బట్టతో గొంతు కోయాలని చూస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిరసిద్దాం అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి , జేఏసీ నాయకులు చంద్రన్న ప్రసాద్ లు పేర్కొన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ విఫలం చెందాడని తెలిపారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని మాట్లాడిన, ప్రశ్నించిన ఉద్యమకారుల పై ఊప కేసులు పెట్టి నిర్బంధించిన ఘన చరిత్ర కే సీ ఆర్ కి ఉందని మండిపడ్డారు. బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కాలేదని, టి ఆర్ ఎస్ ను బి ఆర్ ఎస్ గా మార్చి వజ్రోత్సవం పేరుతో మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాడనీ తెలిపారు. ఉద్యమకారులు, బిఆర్ ఎస్ కార్యకర్తలు ఆ సభకు వెళ్ళొద్దని కోరారు. కెసిఆర్ కుటుంబ ఆస్తులపై సిబిఐ తో విచారణ జరపాలి, అక్రమ ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యా పింగులతో కక్ష్య పూరితంగా తెలంగాణ ఉద్యమకారుల పై పెట్టిన 'ఉపా' కుట్ర కేసులను ఎత్తివేయాలిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల యాదగిరి,కమల్, తదితరులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ ప్రేమికులను పట్టుకొని
## పాకిస్తాన్ కు పంపండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎస్హెచ్ఓ ను కలిసి గత నాలుగు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటన ఇకముందు మన భారత్లో జరగకుండా దేశవ్యాప్తంగా భారత్లో పాకిస్తాన్ పౌరులు ఎవరు ఉన్న ఈ దేశం విడిచి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశంతో వెళ్ళిపోతున్న సంగతి అందరికీ తెలిసినా, ఈ దేశంలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులను కూడా వెతికి ఈ దేశం నుంచి పంపించాలని,వారు కనుక ఈ దేశంలో ఉంటే శత్రువు కన్నా ప్రమాదమని కావున తక్షణమే ఇలాంటి వారిని అరెస్టు చేసి భారత్ నుండి పంపాలని భారతీయ జనతా పార్టీ కోరింది. కార్యక్రమంలో మునుగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ జూడల భిక్షం గౌడ్ కైరంకొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఫకీరు శ్రీనివాస్ రెడ్డి కట్ట కృష్ణ పబ్బు వంశీ గౌడ్, కడారి కల్పనా యాదవ్ పి వెంకటేశం గౌడ్ బిక్షపతి తడక సురేఖ దిండు భాస్కర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులారా కదలిరండి
## ఉగ్రవాదాన్ని తరిమికొడదాం..

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి కేవలం హింసకర చర్య కాదు, ఇది అమాయకుల ప్రాణాలను తీసిన విషాదం మాత్రమే.. అది కాశ్మీర్‌కి జీవనాధారమైన పర్యాటక రంగాన్ని, ఆ ప్రాంత ప్రజల మనసులను, మరియు ఒక దేశంగా మన విశ్వాసాన్ని గాయపరిచింది. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడినవారికి, మరియు ఆ దారుణ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరికి నా గుండె నిండిన సానుభూతి తెలుపుకుంటున్నాను. ప్రభుత్వం తప్పనిసరిగా దీన్ని తీవ్రంగా తీసుకుని చర్యలు తీసుకోవాలి. కానీ కేవలం ప్రతీకారంతో కాదు ప్రజల నమ్మకాన్ని తిరిగి చెల్లించేందుకు, దేశంలోని ప్రతి పౌరుడూ భద్రతతో బతకగలడన్న నమ్మకాన్ని తిరిగి నిలబెట్టేందుకు..! , ప్రపంచంలో ఎన్నో ప్రదేశాలు చూసిన వ్యక్తిగా, నాకు తెలుసు ఒక ప్రదేశాన్ని మనం విశ్వసించి వెళ్లడం, అక్కడి ప్రజలపై నమ్మకం పెట్టడం అనేది చాలా బలమైన అనుభూతి. కానీ ఈ దాడి ఆ విశ్వాసాన్ని గేలికి పారేయాలనే కుట్ర. ఒక పర్యాటకుడి తండ్రిగా ఒక భరత మాత బిడ్డగా నేను దీన్ని ఖండిస్తున్నాను. దేశంపై దాడి చేయడం వల్ల వాళ్ల ఉద్దేశం స్పష్టమవుతుంది ఎక్కడా భద్రత లేదన్న భయం వ్యాపింపజేయడమే ఉగ్రవాదుల లక్ష్యం. దేశంలో కూడా మతాల మధ్య చిచ్చు పెట్టడమే వారి టార్గెట్. వాళ్ల టార్గెట్ కు మనం చిక్కితే దేశం సర్వనాశనమే. ఇక వాస్తవ విషయంలోకి వస్తేకాశ్మీర్‌కి పర్యాటకం అవసరం కాదు, అది ఊపిరిలాంటిది. శిఖారా నడిపేవాళ్ల హృదయం, గుర్రపు సవారీ చేసే పిల్లవాడి కళ్లల్లో వెలిగే ఆశ, కహ్వా అమ్మే అమ్మాయి ఇంటికి వెళ్లి అన్నం తినడం, ఇవన్నీ పర్యాటకంతోనే నడుస్తున్న జీవితం. ఒక్క రోజు లోనే వేలాది బుకింగ్‌లు రద్దయ్యాయి. ఆ భయం ఒక్కొక్కరి జీవనాన్ని తినేస్తుంది, ఉపాధిని నాశనం చేస్తుంది.కానీ ఇది ఉగ్రవాదుల ఉద్దేశపూర్వకమే. ఉగ్రవాదులకు ఇది యుద్ధం కాదు ౨ ఇది వ్యూహం. వాళ్లకు ప్రాణాలు తీసినంతలో సరిపోదు ౨ ఈ దేశంలో పుట్టాము ఈ దేశం కోసమే ప్రాణాలు అర్పిస్తాం. భారత ప్రభుత్వం ప్రధాని మోడీ తీసుకునే ఏ నిర్ణయమైనా దేశ పౌరులుగా స్వీకరిస్తాం మీ వెంటే మేముంటాం.. బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం సీనియర్ నాయకులు. షాబుద్దీన్ ఖాన్





## గొర్రెపిల్లలపైకుక్కలదాడి

ప్రజాగొంతుకన్యూస్‌జిల్లాప్రతినిధి,జోగులాంబగద్వాల. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలంవెంకట్రామ నగర్ గ్రామానికి చెందిన కుర్వ కిష్టన్నకు చెందిన గొర్రె పిల్లలను ఇనుపకంచెలో రక్షణగా పెట్టిగొర్రెలమందనుమేపడానికి వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికికంచెలోఉన్న గొర్రెపిల్లలపైకుక్కలగుంపు దాడి చేయడం జరిగిందనీకురువకిష్టన్న మీడియాతోవాపోయాడు. ఈదాడిలోసుమారు30గొర్రెపిల్లలుమృతిచెందాయని,వాటివిలువసువారుగారూ3000ఉంటుందనికురువకిష్టన్నతెలిపారు. ప్రభుత్వంతననుఆదుకోవాలని ఆయన మీడియాద్వారా వేడుకున్నారు.



## పహల్గావ్ దాడులకు నిరసనగా
## చర్లలో హిందువుల భారీ ర్యాలీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశాన్ని వణికించిన పహాల్‌గాం దాడి హేయమైన చర్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జమ్మూకాశ్మీర్‌లోని పహాల్‌గాం ప్రాంతంలో అమాయక ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడిని చర్ల మండల హిందువులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మానవత్వాన్ని మంటగలిపే హేయమైన చర్యగా ఈ దాడిని అభివర్ణించిన హిందువులు"ఇది కేవలం ప్రాణాలను మాత్రమే కాదు, దేశ గుండెను గాయపర్చే కుట్ర,"అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడమే భారతదేశం ముందున్న అత్యవసరమైన బాధ్యతగా పేర్కొంటూ,"దేశం మొత్తం ఒక్కటై ఉగ్రవాదాన్ని ఎదిరించాలి,"అని చర్ల మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రతను ధ్వంసం చేయాలనే శత్రు శక్తుల ప్రయత్నాలను ప్రజల ఐక్యతతో తిప్పికొట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పహాల్‌గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,"ప్రతి బలిదానం వెనుక ఒక కుటుంబం కన్నీరు మున్నీరుగా విలవిల్లాడుతోంది. వారి బాధ మాటల్లో వ్యక్తం చేయలేం"అని భావోద్వేగంతో స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన శక్తులను గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."దేశ శత్రువులకు కఠిన శిక్షలే సరైన సమాధానం"అని హితవు పలికారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు ఘన నివాళులు అర్పించిన చర్ల మండల హిందువులు"వీరుల త్యాగం వృథా కాకూడదు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్క భారతీయుడు కట్టుబడి ఉండాలి,"అని హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు బిజెపి నాయకులు చర్ల మండల పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## పహల్గాం మారణ హోమాన్ని
## తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జమ్ము కాశ్మీర్ పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన నరమేధాన్ని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని టీజేఏ జిల్లా కార్యాలయంలో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ...జమ్మూ కశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ కొనసాగిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. సుందరమైన పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదుల ఉన్మాదపు చర్యను తీవ్రంగా ఖండించారు. అనంతరం టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జాని మాట్లాడుతూ... భూతల స్వర్గం కశ్మీర్ లోయ అందాన్ని చూడటానికి వచ్చి విషాదాన్ని ఎదుర్కొన్న పర్యాటక బాధితుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో మరియు కాశ్మీర్ పోలీస్ నిఘా వర్గాల వైఫల్యం భద్రతా లోపాలను ఎత్తి చూపుతోందని దేశంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత భూ భాగంలోకి చొరబడే ముష్కరుపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూధన్ తదితరులు పాల్గొన్నారు

## నడికుడి శివ చేతులమీదుగా
## కేఎల్ఆర్‌కు జ్ఞాపిక అందజేత.

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ,మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నేనావత్ రాజు నాయక్,శ్రీను నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తదితరులు పాల్గొని లక్ష్మారెడ్డి సార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నడికుడి శివ మాట్లాడుతూ,మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజల క్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న గొప్ప నాయకుడు అని ప్రశంసించారు. లక్ష్మారెడ్డి నాయకత్వం మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.

## ఉగ్రదాడిలో మరణించిన వారికి
## నివాళులర్పించిన కొండగట్టు ఆలయ ఉద్యోగులు




ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఉద్యోగులు పహల్గంలో జరిగిన కాల్పులలో మరణించిన వారికి నివాళులు అర్పించి, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత్ రావు మాట్లాడుతూ. ఉగ్రవాదం సమూలంగా నశించి మన భారత దేశం మరియు దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని. హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు కపిందర్, అర్చకులు, ఆలయ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ప్రపంచ కార్మిక వర్గానికి పండగ రోజు మేడే ఒకటో తేదీన 1857 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో 12 గంటల నుండి 15 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్న శ్రమ దోపిడి దారులకు పని వ్యతిరేకంగా 8 గంటలు పని విధానం కొరకు జరిగిన పోరాటంలో బూర్జువా ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన కార్మిక వర్గానికి గుర్తుగా చేసుకోవటమే మేడే అని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి గుర్తు చేసినారు. హుజూర్నగర్ లో పరిశ్రమ ప్రాంతం కార్మికులతో మాట్లాడుతూ ఆరోజు జరిగిన పోరాట 160 సంవత్సరాలు అవుతున్న ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో శ్రమ దోపిడీ ఇంకా జరుగుతూనే ఉందని కష్టాన్ని తగ్గ ఫలితం ఇవ్వటంలో పరిశ్రమ యాజమాన్యం ముందుకు రాకపోవడం పరిశ్రమల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం హాజమాసి లేకపోవటంతో కనీస వేతనం 26,000 ఇవ్వకపోవడం శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. మే 1వ తేదీన జరిగే మేడే ప్రదర్శనలు అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సీనియర్ నాయకులు గుండెపోయిన వెంకన్న యాదవ్ బాబు రామయ్య వెంకన్న మనీ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని భద్రాచలం నియోజకవర్గ బాధ్యులు మానే రామకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలను పురస్కరించుకొని శనివారం దుమ్ముగూడెం, కమలాపురం గ్రామాలలో మానే రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా పల్లెల్లో తెలంగాణా ఇంటి పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ అవిర్భావా వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని, ప్రతిఒక్కరు వరంగల్లు లో జరిగే 25 వ వసంతాల రజతోత్సవా సభకు రావటానికి ఉత్సహంగా ఉన్నారని ఈసభతోటి ప్రతి కార్యకర్త ఒకసైనికుడిలా పార్టీ కోసం పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా అడుగడుగునా గ్రామాల్లో నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని, అందరూ సమయాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా బయలుదేరి మీకు కేటాయించిన వాహనాల్లో వరంగల్ మహాసభకు తరలి రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, .కోకన్వీనర్ ఎండి. జానిపాషా, మాజీ ఎంపీపీ పార్టీ మహిళ సంగం నాయకులు రేసు లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు తునికి కామేష్ .దామెర్ల శ్రీనివాసరావు, పార్టీ యూత్ కమిటి కన్వీనర్, కో కన్వీనర్ లు లంక శివ,వాగే కిట్టు,పునేం సురేష్, వర్స పడగయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం,భూ పోర్టల్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విది విధానాలను అధికారులు వివరించారు.రైతులు,ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యేలా అధికారులు సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....గత కొన్నేళ్లుగా రైతులు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని,ధరణి అనేది రైతుల పాలిట శాపంలా దాపురించిందన్నారు.ధరణి వచ్చిన తర్వాత ఏదైనా పొరపాటును సవరించడానికి కూడా ఏ స్థాయిలోనూ స్పష్టత లేకపోవడంతో పాటు అధికారాలు లేవన్నారు.రైతులకు సంపూర్ణమైన హక్కును కల్పించే విధంగా కొత్త చట్టం ద్వారా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందని,రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు చట్ట బద్ధమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.గతంలో భూమీ సమగ్ర సర్వేను తీసుకువచ్చి పూర్తి చేయలేకపోయారని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు.ఏ చట్టం చేసిన ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆధారంగా ఉండాలని,ఈ నెల 30వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో పూర్తి చేసి,తర్వాత మే 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఒక మండలానికి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.జూన్ 2వ తేదీ నుండి గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు.హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద నడికూడ మండలాన్ని ఎంపిక చేస్తామన్నారు.ఆర్డీవో స్థాయిలోనే 90 శాతం వరకు భూ సమస్యల అసలు పరిష్కారం అవుతాయి అన్నారు..గ్రామాలలో సర్వే పూర్తి అయిన తర్వాత సంబంధిత రైతుల వివరాలతో కూడిన(ఫ్లెక్సీల)రూపంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులు,ప్రజలు అవగాహన కలిగ ఉండాలన్నారు.

# ఏప్రిల్ 28 న చలో కలెక్టరేట్

## కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పలచౌటుప్పల్ మండలం మందోల్ల గూడెం సింగరాయ చెరువు తూర్పు గూడెం గ్రామాలలో ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 28న చలో కలెక్టరేట్ ముందు ధర్నా కరపత్రం విడుదల చేయడం జరిగింది.సిపిఐఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాలకులు మారుతున్నా కానీ పాలన తీరు మారడం లేదు ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నవి. గ్రామాల్లో నీటి సమస్యలు కిలాయి పల్లి కాలువ ద్వారా ఎన్జిఆర్ఐ కుంటలకు ఫిలా పిల్ల కాలువ పూర్తి చేసి చిన్న చిన్న కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని కనీస వేతనం 6000 ఇవ్వాలని పని ప్రదేశంలో మౌలిక వసతులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మాట్లాడారు .ఈ యొక్క కార్యక్రమానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండ శ్రీశైలం సిపిఎం శాఖ కార్యదర్శి ఇట్ట బోయిన శేఖర్ మంద బుచ్చిరెడ్డి నీల శ్రీను యాట సుధాకర్ యాట ముత్యాలు శంకరయ్య చీమకండ్ల నరసింహ శ్రీను చప్పిడి కృష్ణారెడ్డి రాములమ్మ యాట యాదయ్య మల్లెబోయిన శివాజీ నరేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారుశాఖ కార్యదర్శి

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్ల నిర్మాణం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, మసీదు బండ విలేజ్ లో రూ. 2 కోట్ల 31 లక్షలతో, కొండాపూర్ డివిజన్ పరిధిలోని క్యామ్లెట్ లే ఔట్ కాలనీ, మాధవ హిల్స్, గోల్డెన్ తులిప్, రాజరాజేశ్వరి కాలనీ, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీ, ప్రేమ్ నగర్ %బా% బ్లాక్ కాలనీలలో రూ. 2 కోట్ల75 లక్షలతో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, గోపన్ పల్లి విలేజ్, సోఫా కాలనీ, సాయి ఐశ్వర్య, టెలికాం నగర్, వినాయక నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల7 లక్షలతో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్,గంగాధర్ రెడ్డిలతో కలిసి సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఏడాదిన్నర పాలనలో ఆగమైన తెలంగాణ




ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట (ప్రతినిధి) రాజు యాదవ్ఊరు వాడ ఉప్పెనలా కదులుదాం ఓరుగల్ సభలు విజయవంతం చేద్దాం%దీ=ా% పార్టీ యువ నాయకులు పింగళి సురేష్, నల్లగాష హరీష్ మాట్లడుతూ 27 వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలంలో రజతోత్సవ సభ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం %మీూా% పాడి కౌశిక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క గులాబీ కార్యకర్త మరియు యువత ప్రతి ఒక్కరూ ఈ సభలో %ఖజ=% గారి సైన్యం లా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది

# ఉగ్రవాదుల దాడుల్లో అమరులైన హిందువులకు శ్రద్ధాంజలి ర్యాలీ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- పహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు అమరులైన హిందువులకు శ్రీనివాస నగర్ కాప్రా ఈసిఐఎల్ ఆర్ఎస్ఎస్ పతాంజలి శాఖ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ర్యాలీ నిర్వహించిన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పతాంజలి శాఖ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం లాగా బ్రతుకుతూ ఉంటే పాకిస్తాన్ కు అమ్ముడుపోయిన కొంతమంది దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తున్నారన్నారు. జమ్ము కాశ్మీర్ లో పర్యటన కోసం వచ్చిన ప్రజలను విచక్షణా రహితంగా కాల్చి చంపడం చాలా బాధాకరమన్నారు. మీరు చేస్తున్న ప్రతి కుట్రను ఎదుర్కోవడానికి ఈరోజు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరన్నారు. మీరు నిజంగా యుద్ధాన్ని కోరుకుంటే భారత ఆర్మీతో తలబడాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పతాంజలి శాఖ సభ్యులు శ్రీధర్,గురునాథ్ రెడ్డి, బాల్ రెడ్డి,వెంకటేష్,రఘు రామ్,ఆర్. అజయ్ కుమార్, ఆర్ఎస్ఎస్ సంఘ నాయకులు హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను జయప్రదం చేయాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ వరంగల్లో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజితోత్సవ సభను జయప్రదం చేయాలని చౌటుప్పల మండల ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ కోరారు.వారు మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారథ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్ర బాగానా నిలిపినఘనత కేసిఆర్ ది కానీ నేడు ఆచరణ కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారీ రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి.మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి తోర్పునూరి మల్లేష్ గౌడ్ మునుకుంట్ల నరసింహ గౌడ్ మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి పెద్దింటి చంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి పబతి ఆంజనేయులు గౌడ్ చీమకండ్ల కిష్టయ్య సమిరెడ్డి జనార్దన్ రెడ్డి సుర్వి విజయ్ గౌడ్ మాచర్ల కృష్ణ కడగంచి చలమందరాజు అనిల్ యాదవ్ బత్తుల సింహాచలం కంకల కృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# మే నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు అన్ని రంగాలతో సన్నగా సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20వ తేదీన సిఐటియు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి కే చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు పాలడుగు సుధాకర్ గారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం పెట్టుబడుదారుల కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం పార్లమెంట్లో లేబర్ కోల్డ్ ను ఆమోదించుకున్నది దేశ కార్మిక వర్గం వాటిని వ్యతిరేకిస్తూ సమ్మెతో పాటు అనేక ఆందోళన పోరాటంతో వాటిని పతికించడంతో దేవకొలను అమలు చేయలేకపోయింది గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తగ్గినప్పటికీ తన మిత్రపక్షలండతో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రుల కోసం కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తున్నది దేశీ సంపదలను దోచిపెట్టడానికి కార్పొరేట్ మతోన్మాద ఏజెంట్లు అమలు చేస్తున్నది లేబర్ కోడుల అమలను భారత కార్మిక వర్గం అనుమతించబోదని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అన్ని రంగాల కార్మికులు ఆశ అంగన్వాడి మున్సిపల్ గ్రామపంచాయతీ ఆటో ట్రాన్స్పోర్ట్ పాల్గొనాలని నాలుగు లేబర్ కోల్డ్ అమలు రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట్ గౌడ్ సురేష్ గొండ కే రాజనర్సు ఇతర రంగా కార్మికులు మున్సిపల్ మహబూబ్ దీవెన సంతోష్ నడిపి నరసవ్వ జీ నర్సింలు కాట్రాల ప్రభు ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజశ్రీ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు బాబాయ్ అక్క సునంద తదితరులు పాల్గొన్నారు



# ప్రజల ఆరోగ్య అవగాహన సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మంనేలకొండపల్లి మండలం, అంబేద్కర్ నగర్ లో హెూలీ గాస్పల్ సొసైటీ నేతృత్వంలో గ్రామ ప్రజలలో ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ( ఎం.ఆర్.పి.ఎస్) రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు, వైద్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరమైన అలవాట్లు కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు, గుట్కా కైనీలకు, దూరంగా ఉండాలని ఉద్ఘాటించారు. అలాగే, ఈ సమ్మర్ లో ఎండ వేడిమి కి జాగ్రత్తగా ఉండాలని, తాజా పండ్లు కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ నీరు తీసుకోవాలని సూచించారు. అలాగే, అంటు వ్యాధులు ప్రబలకుండా,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, అలాగే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేదలకు, ఉచితంగా మందులు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, జిల్లపల్లి నాగేశ్వరరావు, సత్యపాల్, నరేష్ పాల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం



కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పౌరులు మరణించడాన్ని నిరసిస్తూ నేలకొండపల్లి లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఉగ్రదాడి లో మరణించిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మరణించిన ఒక్కో కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం యాబై లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వడం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా కేంద్రం సరైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్,కోడాలి గోవిందరావు,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, మామిడి వెంకన్న,యడవల్లి సైదయ్య,దోసపాటి శేఖర్,దండా సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజామియా, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,ఐయన్టీయుసి అధ్యక్షులు గోపి ఉపేందర్,కుక్కల హనుమంతరావు,కడియాల నరేష్,కోడాలి సునీల్,మధార్, సూరేపల్లి రవి,యడవల్లి హూస్సేన్,కోమ్మరబోయిన సీతా, చెరువు స్వర్ణ,మైసా శంకర్,లంక్కం కోండలు,గెల్లా జగన్ మోహన్ రావు,కందిమళ్ల హరి,అనంతు సత్యనారాయణ, సూరేపల్లి రామారావు,మక్తాల రామక్రిష్ణ,కోండబాల రాంబాబు, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీను,రాంబాస్కర్,నర్సయ్య, చిట్యాల సైదులు,వాకా శ్రీనాథ్,సోమనబోయిన సాయి నవీన్,కోమ్మరి నరేష్,కైలాసపు వెంకటేష్,షేక్ పాషా, అబ్దుల్,మైబూఆలీ,గునగంటి కోటేశ్వరరావు,మోర మల్లయ్య,సోడేపోంగు వెంకన్న,లక్కం శ్యామ్,కైలాసపు గోపి,యర్ర శివ,రాచకొండ అయ్యప్ప, పల్లపు రంగ,పుల్లయ్య,కోడిరెక్కల వినోద్,క్రిష్ణయ్య,తోట వాసు, తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోంది

తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలిరావాలని సూచించారు. పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలిరావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున ఉందని, వారందరినీ సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలని తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలివచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టుకుని ఉత్సాహంగా బయలుదేరాలని సూచించారు. ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.తెలంగాణ నలువైపుల నుంచి తరలివచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించామని, దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలని పేర్కొన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదని, నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలని సూచించారు.అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. సభకు చేరుకునే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి చోట మంచినీటి బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొని ఉందని, రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్పష్టం చేశారు.

# మహిళా సమైక్య మండల కార్యవర్గ ఎన్నిక

ప్రజాగొంతుక,చౌడాపూర్:





మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శనివారం మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలుగా యాదమ్మ కార్యదర్శి గా గౌరమ్మ కోశాధికారి గా ఇందిరమ్మ ఎన్నికయ్యారు.అనంతరం డిపీఎం శ్రీనివాస్,ఏపీఎం శ్రీనివాస్ ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో సీసీ లు,విబికేలు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,యాదయ్య,వెంకటేష్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ ఐకానిక్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ భీష్మ చారి నేత

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




ఓదెల గ్రామానికి చెందిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి స్టార్ ఐకానిక్ అవార్డుకు ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సామాజికసేవ రంగలో గత పది సంవత్సరాల నుండి నేత్ర అవయవ శరీర దానాలతోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిషేధం, చెట్లు నాటడం , మట్టి వినాయకుల వాడకంపై చైతన్యం, మరియు పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు, తదితర సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మచారి నేతను సామాజిక సేవా రంగం లో అవార్డుకు ఎంపిక చేశారు. జగదాంబ శారీస్ ఆధ్వర్యంలో స్టార్ ఐకానిక్ అవార్డును, సీజన్ టు ఏప్రిల్ 27 ఆదివారం ,కొత్తపేట సురభి లైట్ హైదరాబాదులో స్టార్ ఐకాన్ అవార్డు ఇవ్వనున్నట్లు సంస్థ సీఈఓ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ తెలిపారు. కేటగిరిల వారీగా ఫిలిం ఇండస్ట్రీస్, మోడలింగ్, బ్యూటీ, సామాజిక సేవ, స్పోర్ట్స్, సాహిత్యం, గార్మెంట్స్, తదితర కేటగిర్లవారీగా అవార్డ్స్ అందించనున్నారు ఈ అవార్డులను 50 మందికి పైగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అవార్డు ఎంపిక పట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,వాసు ,సానా రామకృష్ణారెడ్డి. ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ఓదెల టీం సభ్యులు కోంర్ర వేణు ,క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకన్న, మేరుగు సారంగం, క్యాతంవెంకటేశ్వర్లు, అల్లం సతీష్ బైరి వినోద్, జీడి నవీన్, అభినందించారు.



# 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద సతీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు


ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ జిల్లా ఉర్సు కు చెందిన 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద సతీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల, జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది. అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది ఈ అవకాశాలను అందిపుచ్చుకొని రాబోయే సంవత్సరం జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు కోరుకుంటూ,రంగురంగుల విరిసేది వసంతంలోని మనసుతో పువ్వులు అందరికీ ఆనందాన్ని ఇచ్చేది నీ స్నేహమే అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం. ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 26 కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన కొండమల్లేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు శనివారం వ రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన, ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన మృతులకు నివాళులర్పించి, మౌనం పాటించి జాతీయ గీతాలపనతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిజమైన ఆనందం కలుగుతుందని,ఇదే స్ఫూర్తితో సమాజంలో పలు రకాల సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పల్లా వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు దామెర మురళి,వనం చంద్రమౌళి, జల్దా జయరాములు, వెంకటేశ్వర్లు,బాల్ రెడ్డి,వెంకట్ నారాయణ,చంద్రయ్య,రేపాలా శ్రీనివాస్,విద్యార్థినీ విద్యార్థులుసైదులు,నర్సింహా నారాయణమ్మ,రేఖ,అంజనేయులు, వెంకటేష్, ఇసాక్, రామకృష్ణ మహేష్,సాలయ్య, మమత సుజాత, రవిన్, తిరుమల్ నాథ్, నవీంద్ర చారి, శివ, తదితరులు పాల్గొన్నారు



ప్రజా గొంతుక

ఆదివారం 27 ఏప్రిల్ 2025




## రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం

రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నవోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం , రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని , ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం



సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు, శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం...పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండము గోదావరిఖని లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండంసర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమం కు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరైఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ద్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ వివరించారు మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.




## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంక్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పెండిక్స్ తో బాధ పడుతుందని, నిన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పేండిక్స్ అని చెప్పడము జరిగింది.ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని , ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్,సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.


# బిఆర్ఎస్ సైనికులారా కదలిరండి

బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ పిలుపు....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వరంగల్ ఎల్కతుర్తిలో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మండల బి ఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారధ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపినఘనత కేసిఆర్ ది కానీ నేడు ఆచరణ అమలు కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారె రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో ఎల్కతుర్తి జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు.

## అందరిహృదయాల్లోచిరస్థాయిగా నిలిచిన నాయకుడు వాజ్‌పేయి



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాగొంతుక) అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని కోరుకుంటూ అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారన్నారు. అణు పరీక్షలు చేయడం, కార్గిల్ విజయం కోసం పని చేశారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి శత దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ శ్రీయ బ్యాంకిట్ హాల్ లో కన్వీనర్ కేశవ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శతజయంతి వేడుకల్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి నాయకుడు దేశానికి లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. అటల్ బిహారీ దేశానికి కొత్త దిశానిర్దేశం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కేశవరావు, రామరాజు, మణిభూషణ్, అశోక్, వసంత్ యాదవ్, రమణయ్య రాధాకృష్ణ యాదవ్ ,నరసింహ చారి, వినయ, పద్మ,మహేష్ యాదవ్ ,జితేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆపద అంటే ఆదుకుంటా...

అందించిన సామాజికవేత్త పోతుల రాముల యాదవ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవ లక్ష్యంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దర్శనం వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి,కుటుంబానికి ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుడిగే రామచంద్రం, కోక్కలకొండబాబు, వస్పరి నర్సింలు దత్తరపు లాజర్ మంత్రి సిద్దులు, శ్రీపతి అనిల్, లింగయ్య ,నీల పాపయ్య, సిద్దయ్య, గుండని సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.